RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 8 । జూలై । 2026

## ములుగు జిల్లాలోని బీసీ కళాకారులకు శుభవార్త

**- హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్ కమ్‌సేల్‌లో పాల్గొనేందుకు దరఖాస్తుల ఆహ్వానం**

**ములుగు,జులై7(తెలంగాణ వాణి):** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్-కమ్-సేల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల అర్హులైన బీసీ కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం,తెలంగాణ మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (),హైదరాబాద్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా జూలై 16నుంచి జూలై 26,2026 వరకు (11 రోజుల పాటు) హైదరాబాద్‌లోని హెచ్ఎండిఏ గ్రౌండ్స్,అంబేద్కర్ విగ్రహం (ఇమాక్స్ సమీపంలో) బీసీ ఆర్టిజన్స్ ఎగ్జిబిషన్-కమ్-సేల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని అర్హులైన బీసీ కళాకారులు,చేతివృత్తిదారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా కుమ్మరి వృత్తిదారులు, వెదురు కళాకారులు,ఇనుప,చెక్క హస్తకళాకారులు,నీరా ఉత్పత్తిదారులు ,చేనేత వృత్తిదారులు,తెలంగాణ సంప్రదాయ ఆహార ఉత్పత్తిదారులు,ఇతర బీసీ సంప్రదాయ వృత్తుల కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించేందుకు ఈ ప్రదర్శన వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఎంపికైన ప్రతి స్టాల్‌కు జిల్లా నుంచి హైదరాబాద్ వరకు ఒకవైపు రవాణా సౌకర్యం,ఇద్దరు సభ్యులకు 11 రోజుల పాటు ఉచిత వసతి,టీ,అల్పాహారం,మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారుకావున ఆసక్తి గల అర్హులైన బీసీ కళాకారులు తమ వివరాలను సంబంధిత జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 10,2026లోపు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటన కోరారు.

## ఘనంగా సీత్ల (దాటుడు) పండుగ వేడుకలు

**బంజారా వస్త్రధారణలో ఆకట్టుకున్న చిన్నారి**



**టేకులపల్లి, జూలై 7 (తెలంగాణ వాణి):** టేకులపల్లి మండలంలోని పలు గిరిజన తండాల్లో మంగళవారం సీత్ల (దాటుడు) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బంజారా సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, చిన్నారులు, యువతులు డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామాలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పశుసంపద, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం బలిహరణ నిర్వహించి పశువులను దాటించారు. వేడుకల్లో గిరిజన పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు పాల్గొని సామూహిక వనభోజనాలు చేశారు.

## ర్యాగింగ్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డాక్టర్ రవీంద్రారెడ్డి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన**

**ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం**




**మధిర, జూలై 7 (తెలంగాణ వాణి)** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు చట్టాలు, తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని, ర్యాగింగ్ రహిత, మాదకద్రవ్యాల రహిత విద్యా వాతావరణం ఏర్పాటుకు ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్లు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాత సంబంధిత చట్టాలు, విద్యార్థుల హక్కులు, ఫిర్యాదు వ్యవస్థ, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఏవైనా వేధింపులు లేదా ర్యాగింగ్ ఘటనలు ఎదురైతే వెంటనే కళాశాల అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించిన నాయకులు, అభిమానులు



**అశ్వరావుపేట ఆర్ సి, జూలై 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)** అశ్వరావుపేట మండలం పేరాయిగూడెం గ్రామంలో సామాజిక, రాజకీయనాయకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కృష్ణ మాదిగ ప్రజా సేవలో మరింత ముందుకుసాగాలని ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోలేటి ఫకీరయ్య, గ్యాలంకి అశోక్, జుజ్జవరపు రాంబాబు, శ్రీరామ్మూర్తి, నార్లపాటి శ్రీనివాసరావు, నార్లపాటి సోమేష్, మున్సిపాలిటీ కౌన్సిలర్ నార్లపాటి మహేష్, కేసుపాక నరసింహారావు, నార్లపాటి వెంకటేశ్వరరావు, నార్లపాటి మధు, గంధం ఆనంద్, బన్ను, సోమయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సేవలు అమూల్యం

## ట్రైని డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళితల్లి తర్వాత తల్లిలా సేవ చేయాలి



**చర్ల, జూలై 7 (తెలంగాణ వాణి)** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ ఎం. మురళి ముఖ్య అతిథిగా హాజరై ఆశా కార్యకర్తల విధులు, సేవల తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆశా కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. మొదటిసారి గర్భం దాల్చిన మహిళలు, ప్రసవానంతర తల్లులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడంలో ఆశా కార్యకర్తలు తల్లి తర్వాత తల్లిలా సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే సమయంలో ఓర్పు, సహనం, మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ధరించే తెల్లని దుస్తులు సేవామూర్తి మదర్ థెరిస్సాను గుర్తుకు తెస్తాయని పేర్కొంటూ, ఆమె స్ఫూర్తితో సేవాభావాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం డిప్యూటీ కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వార్డులు, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హారిక, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**ఘనంగా 32వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలుఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదానం**







**మధిర, జులై 07 (తెలంగాణ వాణి)** మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని సుశీల డిగ్రీ కాలేజ్ నందుగల అనాధాశ్రమం ఆదరణ సేవా ఫౌండేషన్ ఆశ్రమంలో వితలాంతులు వృద్ధులు మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ స్థానిక ఆఫీస్ నందు జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పీస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కురపాటి సునీల్ మాదిగ, ఎమ్మెస్పి నగరం మండల నాయకులు ఎస్.కె రంజాన్ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కాంక్ష వర్గీకరణ సాధించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వర్గీకరణ సాధనలో మాదిగల అమరులు త్యాగాలను వర్ణించలేనివి నిజమైన త్యాగస్పూర్తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పార్శపు ఏనూక, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయవరపు దేవదాస్, ఎంఎస్ పి మండల అధ్యక్షులు మేష పోగు ఇర్మియ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పల్లె పోగు స్వామి, ఎమ్మార్పీఎస్ మధిర మండల నాయకులు, వేల్పుల పవన్ కళ్యాణ్, కొండూరు రాజేష్, ఎర్రుపాలెం ఎమ్మెస్ మండల అధ్యక్షుడు, గటి గుండె కిషోర్, ఎమ్మార్పీఎస్ ఎరుపాలెం మండల అధ్యక్షుడు చింతిరాల సురేష్, రాష్ట్ర విద్యార్థి సంఘ నాయకులు సగుర్తి శ్యామ్, విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన ములుగు డిఎస్పి

**గుర్తింపు పత్రాలు లేని తొమ్మిది అనుమానిత వాహనాల సీజ్**

**అపరిచితులకు ఆశ్రయం ఇవ్వదని సూచన**





**ములుగు,జులై7 (తెలంగాణ వాణి)** ములుగు పరిధిలోని బంజారుపల్లి గ్రామంలో ములుగు డీఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో ములుగు మరియు వెంకటాపూర్ పోలీసులు సంయుక్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషనులో గ్రామంలో ఉన్న సరైన ధృవ పత్రాలు లేని 9 అనుమానిత వాహనాలను కూడా సీజ్ చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో సంచరిస్తున్న అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలెవరూ కూడా గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని ఆదేశించారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు తమ ప్రాంతంలో సంచరిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచన జారీ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా గంజాయి వంటి మత్తు మాధవి ద్రవ్యాలకు అలవాటు పడితే అటువంటి వారి వివరాలు అందించాలని వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలిస్తామని తెలియజేశారు. ఎవరైనా గంజాయి అమ్మిన సరఫరా చేసిన వారి సమాచారం అందించాలని సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**- కోతుల బెడద నివారించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : సీపీఎం**

**అశ్వరావుపేట, జూలై 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):** ములకలపల్లి మండలంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కోతుల బెడదను వెంటనే అరికట్టాలని కోరారు.ఎస్టీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నందున విద్యార్థులను వెంటనే సురక్షిత భవనానికి తరలించాలని డిమాండ్ చేశారు. అదనపు మరుగుదొడ్లు నిర్మించడం, ఏఎన్ఎంల నియామకం, దుప్పట్లు, బెడ్లు, ట్రంక్ పెట్టెలు, దోమతెరలు, యూనిఫాంలు అందజేయాలని కోరారు.అలాగే మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, హాస్టళ్లలో ట్యూషన్ ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వసతి గృహాల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపగాని లక్ష్మీనరసయ్య, బైరు ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు కాంపసాటి వెంకటేశ్వర్లు, మోదే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత వైద్య ఉద్యోగి డి. సరోజినికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఘన నివాళి




**భద్రాచలం, జూలై 7(తెలంగాణ వాణి):** విశ్రాంత వైద్య ఉద్యోగి, డాక్టర్ జయరాజు సతీమణి శ్రీమతి డి. సరోజిని అనారోగ్యంతో జూలై 5న రాజమండ్రిలో కన్నుమూశారు. ఆమె మృతికి సంతాపంగా భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నివాళి సభ నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ డాక్టర్ జయరాజు దంపతులు గిరిజన ప్రాంతాల్లో విశేష వైద్య సేవలు అందించారని కొనియాడారు. సరోజిని చిత్రపటానికి పూలమాలలు వేసి సుమారు 50 మంది విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, సంఘ నాయకులు అశ్రు నయనాలతో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చిరుధాన్యాల పంటల సాగుపై అవగాహన కార్యక్రమం



**కన్నాయిగూడెం,జులై7(తెలంగాణ వాణి):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారతీయ చిరుధాన్యాల పరిశోధనాస్థానం సహకారంతో మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ములుగు ఆధ్వర్యంలో సర్వాయి,భూపతిపురం,చిట్యాల రైతులకు చిరుధాన్యాల పంటల సాగు పరిజ్ఞానం,చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై రైతులకు భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త ఏ శ్రీనివాస్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విశ్వతేజ సాగు మేలుకువలు గురించి రైతులకు వివరించడం జరిగింది, తదనంతరం రైతులకు ఉచితంగా జొన్న విత్తనాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి వ్యవసాయ విద్యార్థులు రోషన్,ఆల్డ్రిన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## కొమరం భీం విగ్రహా ఏర్పాటుకు స్థల కేటాయింపు

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ఆదివాసి నాయకుల కృతజ్ఞతలు**

**అశ్వరావుపేట ఆర్సి, జూలై 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)** అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ సమీపంలో కొమరం భీం విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించడంపై ఆదివాసి జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వారు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా కొమరం భీం విగ్రహం ఏర్పాటు చేయాలని ఆదివాసులు కోరుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రజల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించి స్థలం కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు.కొమరం భీం ఆదివాసుల ఆత్మ గౌరవానికి, హక్కుల పరిరక్షణకు ప్రతీక అని, ఆయన విగ్రహం ఏర్పాటు ద్వారా భావితరాలకు చరిత్ర తెలిసే అవకాశముంటుందని నాయకులు అన్నారు. విగ్రహ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు పాయం దుర్గారావు, జెట్టి వెంకటేశ్వర్లు, బచ్చువారిగూడెం సర్పంచ్, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణిలో మెటీరియల్ కొరత వెంటనే తీర్చాలి

**ఎఐటియుసి డిమాండ్**



**కొత్తగూడెం సింగరేణి, జూలై 07 (తెలంగాణ వాణి)** సింగరేణి వ్యాప్తంగా గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, వివిధ విభాగాల్లో రక్షణ, ఉత్పత్తికి అవసరమైన మెటీరియల్ కొరతను వెంటనే తీర్చాలని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు మేరకు మంగళవారం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ వర్క్ షాప్, సివిల్, అన్వేషణ విభాగాల్లో బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి ఆధ్వర్యంలో సంబంధిత హెచ్ఓడీలకు మెమోరాండాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్.వి. రమణమూర్తి మాట్లాడుతూ, కార్మికుల భద్రతకు, విధుల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అవసరమైన సామగ్రిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శులు సుధీర్, నరేష్, రమేష్, బండి సదానందం, దావా వెంకటేశ్వర్లు, పుల్లచారి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం । 8 । జూలై । 2026

# పోలీస్ కమిషనరేట్‌లో జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2026 ప్రారంభం: సీపీ గౌస్ ఆలం

కరీంనగర్, జులై 07 (తెలంగాణ వాణి ప్రతినిధి)

తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్2026 జూలై 7, 8 తేదీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించ బడుతున్నాయని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లో జోన్-3 పరిధిలోని కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన మొత్తం 91 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. యూనిట్ వారీగా కరీంనగర్ నుంచి 24 మంది, సిద్దిపేట నుంచి 19 మంది, రాజన్న సిరిసిల్ల నుంచి 21 మంది, కామారెడ్డి నుంచి 13 మంది, మెదక్ నుంచి 14 మంది హాజరవుతున్నారని తెలిపారు. ఈ డ్యూటీ మీట్ పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమర్థవంతమైన సేవల అందింపులో మరింత నైపుణ్యం సాధించేందుకు వేదికగా నిలవనుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శాస్త్రీయ దర్యాప్తు, యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ పోటీలు, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వ హించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మల్టీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారని సీపీ తెలిపారు. పోటీల్లో విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల ప్రకారం బంగారు పతక విజేతలకు రూ.3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు




రూ.2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ.1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్ అందజేయబడతాయి. అలాగే జట్టు విజేతలకు నగదు ప్రోత్సాహకాలు కూడా అందజేయనున్నారని అన్నారు. ఈ డ్యూటీ మీట్‌ను కేవలం పోటీగా కాకుండా వృత్తి నైపుణ్యాలను మెరుగుపరు చుకునే అవకాశంగా భావించి, క్రమశిక్షణ, అంకితభావం, సేవాతత్వంతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ డ్యూటీ మీట్ ద్వారా పోలీసుశాఖలో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, సమన్వయం మరింత బలోపేతమై ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, వెంకటస్వామి, ఇతర జిల్లాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మీ ఓటు మీ హక్కు, మీ భవిష్యత్తు : రుక్మంగాధర్ బండారి

### ఓటర్లతో ఎస్ఐఆర్ ఫారాలు నింపిన బిఆర్ఎస్ నాయకులు



కొత్తగూడెం, జూలై 7 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 156, 158 డివిజన్లలోని 140, 141, 142 బూత్‌లలో ఎస్ ఐ ఆర్ ఫారాలు నింపేందుకు ఓటర్లు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రుక్మంగాధర్ బండారి, బిఆర్ఎస్ నాయకులు ఏమునూరి శివ ఆధ్వర్యంలో బతుకమ్మ సెంటర్ వద్ద మంగళవారం ఓటర్లకు ఫారాలు నింపారు. ఈ సందర్భంగా రుక్మంగాధర్ బండారి మాట్లాడుతూ అర్హులైన ఎవరూ ఓటు హక్కు కోల్పోవద్దనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఓటును కాపాడుకుంటే రాజ్యాంగాన్ని కాపాడుకున్నట్లేనని, ప్రతి ఓటు విలువైనదని దాన్ని కాపాడుకోవాలని కోరారు. ఎన్యూమరేషన్ ఫారాలను బీ ఎల్ ఓల సమక్షంలోనే నింపి, అవసరమైన డాక్యుమెంట్లతో తిరిగి అప్పగించి, వారి సంతకంతో కూడిన రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ ఓ జ్యోతి, బీ ఎల్ ఏ లు తిరుపతి, పంది రాజు, బాలి ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో హోటళ్లు, స్వీట్ షాపులపై ఆహార భద్రత శాఖ ఆకస్మిక తనిఖీలు

### 3 లీగల్, 3 సర్వైలెన్స్ నమూనాల సేకరణ2 ఇంప్రూవ్‌మెంట్ నోటీసుల జారీ




సుజాతనగర్, జూలై 7 (తెలంగాణ వాణి)

మండలంలోని పలు హోటళ్లు, స్వీట్ల తయారీ, విక్రయ దుకాణాలపై ఆహార భద్రత అధికారి శరత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కొన్ని ఆహార వ్యాపార సంస్థలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం తప్పనిసరైన రిజిస్ట్రేషన్, లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సంబం ధిత నిర్వాహకులు వెంటనే రిజిస్ట్రేషన్, లైసె న్సులు పొందడంతో పాటు ఆహార భద్రతా నిబం ధనలు పాటించాలని ఆదేశించారు. ఆహార పదా ర్థాల నాణ్యత పరీక్ష కోసం 3 లీగల్ నమూనాలు, 3 సర్వైలెన్స్ నమూనాలను సేకరించి విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార పరీక్షా ప్రయోగశాలకు పంపించారు. పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల్లో లోపాలు ఉన్న 2 ఆహార వ్యాపార సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి శరత్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత అన్నారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల ప్రకారం ప్రతి సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్సు కలిగి ఉండాలని పరిశు భ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో ఆహార భద్రత శాఖ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## అమరవీరుల స్తూపం పునర్నిర్మించండి

### డిసీసీ అధ్యక్షురాలిని కలిసిన తొలిదశ తెలంగాణ ఉద్యమకారులు

కొత్తగూడెం, జూలై 7 (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జిల్లా తొలిదశ ఉద్యమకారులు మంగళవారం డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ను కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రావడమంటే తొలిదశ ఉద్యమకారుల త్యాగ ఫలమేనని అన్నారు. ఉద్యమ సమయంలో రోడ్లపైకి వచ్చి ప్రాణాలకు తెగించి పోరాడిన రోజులు, కేసులు, జైళ్లు, ఉద్యోగాలు కోల్పోయినా వెనుకడుగు వేయని వారి స్ఫూర్తిని మరువలేమని కొనియాడారు. నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తోందని తెలిపారు. తొలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత, ఉద్యోగాల్లో రిజర్వేషన్, పెన్షన్లు ఇచ్చేలా ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. వారి సమస్యలను కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలోనూ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తాం అని



ఆమె స్పష్టం చేశారు. ఉద్యమకారులు మాట్లాడుతూ కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం శిథిలావస్థలో ఉందని, దానిని వెంటనే పునర్నిర్మించాలని కోరారు. ఈ మేరకు మెమోరాండం అందజేశారు. తమను గుర్తించి ఆదరించిన డీసీసీ అధ్యక్షురాలికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలిదశ ఉద్యమకారులు హరిగోపాల్, టి. రమేష్, జానీ పాషా, జె. కనకరాజు, ఈ. జయరాజు, ఎం. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలు

### - దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



కొత్తగూడెం, జూలై 7 (తెలంగాణ వాణి)

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భా గంగా మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఘనం గా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ, ధర్మరాజు మాదిగ, నల్లగట్ల వెంకన్న మాదిగ, వంగూరు రామ్మూర్తి మాది గ, చెంగల్ గురునాథం మాదిగ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఇసనపల్లి కృష్ణ మాదిగ, గంగాపూర్ శీను మాదిగ, తెన్నేటి శ్రీనివాస్ మాదిగ, కత్తి బాలకృష్ణ మాదిగ, చర్మకారుల సంఘం నాయకులు వలస సీతారాములు, ముసుగుడి ప్రభు, దాసరి రమేష్, శత్రుకుమార్, మనోజ్, నవీన్, రవిశంకర్, మహేష్, రవి, శేషగిరి, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఎంఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి ప్రశాంత్ సారథి మాదిగ కార్యక్రమ సమన్వయం వహించగా, కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఐఎన్టియుసి పోరాట ఫలితంగా సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా

### కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు యండి రజాక్

కొత్తగూడెం సింగరేణి, జూలై 7 (తెలంగాణ వాణి)

ఐఎన్టియుసి పోరాట ఫలితంగా సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా పడిందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గల పీవీకె 5గనిలో పిట్ సెక్రటరీ చిలకల రాజయ్య అధ్యక్షతన కార్మికులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం ఏరియాలోని 150సర్ ఫేస్ ఖాళీలను మొదటగాపీవీకె 5 జనరల్ అసిస్టెంట్ లతో భర్తీ చేసి మిగిలిన ఖాళీలను సర్ ఫేస్ జనరల్ అసిస్టెంట్ లతో భర్తీ చేయాలని ఐ ఎన్ టి యు సి యూనియన్ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. అయితే ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డిలు సింగరేణి అధికారులతో పలుమార్లు జనరల్ అసిస్టెంట్ ల సమస్యపై మాట్లాడించడం జరిగినదని వివరించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలసి జనరల్ అసిస్టెంట్ సమస్యను వివరించడం జరిగినదిని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ (పా) తో కొత్తగూడెం ఏరియా జనరల్ అసిస్టెంట్‌లకు న్యాయం చేసే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిన . వెంటనే సింగరేణి అధికారులు ముందుగా ప్రకటించిన ఈ నెల 8 న జరిగే సర్ ఫేస్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయటం జరిగిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాని కొన్ని సంఘాలు తామే పోరాటం చేసి కౌన్సెలింగ్‌ను వాయిదా వేయించామని చెప్పుకోవడం చాలా విచారకరమని వ్యాఖ్యానించారు. జనరల్ అసిస్టెంట్‌ల విషయంలో ఏ యూనియన్ నిజాయితీగా పోరాటం




చేస్తుందో కార్మికులు గమనిస్తున్నారని వివరించారు. జనరల్ అసిస్టెంట్ లకు పూర్తిగా న్యాయం జరిగే వరకు కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యం లో పోరాటం చేస్తామని, పీవీకె 5కార్మికులకు తెలియజేయడంజరిగినది. సర్ ఫేస్ కౌన్సెలింగ్ వాయిదా వేయుటకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,ఎం పి రామ సహాయం రఘురామారెడ్డికి, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్గారికి, సి అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పా)లకు ధన్యవాదములు ఐ ఎన్ టి యు సి తరపున తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. మల్లరపు కొమరయ్య, వై శంకర్,ఎం.బాలు, టి నాగార్జున, గోల్కొండ నవీన్ ,జెల్లీ కిరణ్ , లగ్గల అజయ్ ,రవికాంత్,వీరన్న, హుస్సేన్, గట్టు.శ్రీనివాస్, కొమ్ము. సాంబయ్య, ఎం ఏ సవీర్,సందీప్, ఇమ్రాన్,రవీందర్, రాజేష్, రామకృష్ణ,మహేష్, మద్రి సందీప్, ఇమ్రాన్,అరుణ్ ,హరీష్, నగేష్, నయీం ,అనిల్, తార చాంద్, కరీం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్ల పండుగ వేడుకలు

### పూజలు చేసిన మాజీ ఎంపీపీ భూక్య సోనా





లక్ష్మీదేవిపల్లి జూలై 7 (తెలంగాణ వాణి)

మండల పరిధిలోని రేగళ్ల పెద్ద తండలో బంజారా సోదరులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సీత్ల పండుగ పెద్ద తండా ఆడపడుచులు, కుల పెద్దలు, గ్రామ పెద్దలు కలసి ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య సోనా పాల్గొని మండలంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు బాగా పండాలని ఆ సీత్ల భవాని దేవిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు, యూత్, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు వికేసీఎంలో హరితహారం కార్యక్రమం ఉత్పత్తి, భద్రతా ప్రమాణాలపై సమీక్ష





కొత్తగూడెం సింగరేణి, జూలై 7 (తెలంగాణ వాణి)

సింగరేణి సంస్థ చేపడుతున్న హరిత కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ఏరియా వికేసీఎం ప్రాజెక్టులో మంగళవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి,పి) కె. వెంకటేశ్వర్లు పాల్గొని వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించేందుకు హరితహారం కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డైరెక్టర్ వికేసీఎం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టులో జరుగుతున్న ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించారు. ఉత్పత్తి, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాల అమలును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సమయానికి చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ, గనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్మెంట్ జీఎం బి. సైదులు, వికేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు,ఎస్ఓటూ జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్‌మేనే జర్ ఎల్. తిరుపతి, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇం జినీర్ వి. రామకృష్ణ, డీజీఎం ఐఈడి ఎన్. యోహాన్, ఐఎన్టీ యూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టీయూసీ పిట్ సెక్ర టరీ గోపు కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ప్రసాద్, ఏరి యా అధికారులు,యూనియన్‌నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం ׀ 8 ׀ జూలై ׀ 2026

# రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

కొత్తగూడెం, జూలై 7 (తెలంగాణ వాణి)

వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం విద్యార్థుల నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు వందలాది మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగక్రిష్ణ , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం , పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్ , ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ , పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి దుగ్గం ప్రణయ్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు తగ్గించడం, విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఖాళీ పోస్టుల భర్తీ లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలలో జాప్యం, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, మెస్ ఛార్జీల పెంపు చేయకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల కుదింపు, విలీన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని,ప్రతి




గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంతేగాకఅవసరమైన చోట కొత్త పాఠశాలలు ప్రారంభించి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టు తదితర వస్తువులను పాఠశాలలే మార్కెట్లు అన్నట్లుగా విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను దోచుకుంటున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను నిలిపివేయాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అన్ని ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, అక్రమ ఫీజులు, బలవంతపు పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలనీ, హాస్టళ్లు, మెస్, తాగునీరు, పరిశుభ్రత తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీని వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్, రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరుణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వినయ్ , సంజయ్ , పీడీఎస్ యు నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న సిండికేట్ వ్యాపారులు

## ధనార్జనే ధ్యేయంగా దోపిడీ-అధికారుల మౌనం..!

భద్రాద్రి బ్యూరో, జూలై 7 (తెలంగాణ వాణి)

సామాన్యుల నడ్డి విరుస్తూ భారీ ఎత్తున దోపిడీకి గురి చేస్తున్న సిండికేట్ వ్యాపారులు ఎవరెన్ని చెప్పినప్పటికీ ధన అర్జునయ ధ్యేయంగా పనిచేస్తున్నారన్న సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సిండికేట్ వ్యాపారం అనగానే సామాన్యుల దగ్గర నుంచి అత్యున్నత స్థాయిలో ఉన్న రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు సైతం మద్యం వ్యాపారులంటు వ్యాఖ్యానిస్తుంటారు. ప్రస్తుత సమాజంలో మద్యం వ్యాపారంతో పాటు విద్యారంగం, సిమెంటు, స్టీలు రంగాలకు చెందిన వ్యాపారులు కూడా సిండికేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తూ అక్రమ అర్ధ్యనికి పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లాలో మద్యం, విద్య, సిమెంటు, స్టీల్ రంగాల్లో సిండికేట్ వ్యాపారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా సామాన్యులపై భారీగా దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తగూడెం పట్టణంతో పాటు ఇల్లందు, పాల్వంచ, మణుగూరు, చర్ల, జగన్నాథపురం, దమ్మపేట, అశ్వారావుపేట వంటి వ్యాపార కేంద్రాల్లో సదరు మూడు రంగాల వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యారంగంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎల్.కె.జి విద్యార్థి నుంచే రూ 50 వేలకు పైగా, 5 నుంచి 8వ తరగతి వరకు రూ 60 వేల నుంచి 80 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని,



ప్రశ్నించాల్సిన విద్యార్థి సంఘాల నాయకులు ఏటా నిధులు తీసుకుంటున్నందున మౌనంగా ఉంటున్నారని ఆరోపిస్తున్నారు.ఇక సిమెంటు, స్టీల్ వ్యాపారులు సిండికేట్‌గా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒక ప్రముఖ సంస్థ రెండు లారీల సిమెంటు దిగుమతి చేసుకున్నా బిల్లులు లేకుండానే కింది స్థాయి వ్యాపారులకు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు



వినిపిస్తున్నాయి.ఎక్సైజ్, విద్యాశాఖ, ఇన్కమ్ టాక్స్ ఉన్నతాధికారులు సిండికేట్ వ్యాపారుల దోపిడీని అరికట్టడంలో విఫలమయ్యారని, అధికారుల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిండికేట్ వ్యాపారాలను వెంటనే అరికట్టి సామాన్యులకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి సీతక్క ను కలిసిన మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షుడు తలారి రాములు

## ఐఎన్టియుసి యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రాజిరెడ్డి, నాగన్న గౌడ్



ఖమ్మం, జులై 7 (తెలంగాణ వాణి)

రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి ఎంసిఆర్ హెచ్ ఆర్ డి లోని భోది పెవిలియన్ లో ఉన్నత అధికారులతో సమీక్షించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని ఆదేశించడంతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 1 తారీఖున జీతాలు అందించేలా వివరాలను పూర్తి డిజిటలైజ్ చేయాలని స్పష్టంగా చెప్పారు. దానిలో భాగంగా రాష్ట్రంలో గత 25 సంవత్సరాలుగా ఆర్డబ్ల్యూఎస్ సిపిడబ్ల్యూ ఎస్ స్కీం లో పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వ ఔట్సోర్సింగ్ కార్మికులగా గుర్తించాలని విన్నవించారు. తాము గత 25 సంవత్సరాలుగా ఆర్ బ్ల్యూ ఎస్ ఎస్ లో పనిచేస్తున్న మమ్ములను గత ప్రభుత్వం మిషన్ భగీరథ లో విలీనం చేయడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు గ్రేడుల విధానము 1వ తారీకున జీతాలు మా యొక్క మిషన్ భగీరథ కార్మికులకు అమలు చేయడం లేదు. సుమారు మిషన్ భగీరథ లో 20 వేల మంది కార్మికులు ఉన్నారు. మాకు ప్రజా పాలనలో కాంట్రాక్టుల దోపిడీని అరికట్టి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇచ్చే విధంగా చూడగలరని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్డి చంద్రశేఖర్, మోగుల రాజిరెడ్డి, ఎరగని నాగన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్య లు పాల్గొనడం జరిగింది.

# కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేస్తున్న నిరాహార దీక్షలకు ఆల్ మేవా సంఘీభావం



కొత్తగూడెం సింగరేణి, జూలై 7 (తెలంగాణ వాణి)

గడచిన 9 రోజులుగా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎం ఓఏఐ) ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారానికై కొత్త గూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ వద్ద చేస్తున్న నిరాహార దీక్షల శిబిరాన్ని ఆల్ మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఆశీఫ్ హుస్సేన్, గౌరవ అధ్య క్షులు షేక్ జహంగీర్ షరీఫ్, సందర్శించి వారికి సంఘీభావం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికా రులకు సంబంధించి న్యాయమైన సమస్యల ను వెంటనే ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. ఆల్ మేవా సింగరేణి నాయకులు షేక్ జానిమియా, అజీముద్దీన్, నయీమ్,యాకుబ్‌లు పాల్గొన్నారు.

# సర్ ప్రోగ్రాం క్యాంపులను సందర్శించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



పాల్వంచ, జూలై 7 (తెలంగాణ వాణి)

ఓటర్ల నమోదు సర్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం పాత పాల్వంచలోని 46వ డివిజన్ లో నిర్వహిస్తున్న సర్ క్యాంపులను పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సందర్శించారు. 46వ డివిజన్ పరిధిలోని 77, 78 పోలింగ్ బూత్ లకు చెందిన ఓటర్ల దరఖాస్తులను నింపే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని 18 సంలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్. ఓ లు చందార్కర్, వరుణ్, బి.ఎల్.ఏ.లు షేక్ ఖాజా మియా, యాటా నాని, రౌతు మల్లేష్, మసనం శరత్, బూసి శ్రీను, ఆర్.పి నిమ్మల నాగమణి, యాద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.